తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

**కరీంనగర్ - నిజామాబాద్**

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల

బుధవారం
17 జూన్ 2026

పేజీలు : 8

# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి

- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి
- ప్రతి పౌరుడికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది
- ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్టీఐ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- ఆర్టీఐ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి
- ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే మూడో పక్ష సమాచారాన్ని కూడా వెల్లడించవచ్చు




**పెద్దపల్లి,జూన్ 16(జనంసాక్షి) :** సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ), పెద్దపల్లిలో జిల్లా అధికారులకు నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్లు జె అరుణశ్రీ, కొప్పుల వెంకటరెడ్డి, డిసిపి రాంరెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని అన్నారు. ప్రతి భారతీయ పౌరుడికి ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని పొందే హక్కును సెక్షన్-3 కల్పిస్తుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబాలకు ఆర్టీఐ దరఖాస్తులపై ఎటువంటి ఫీజు అవసరం లేదని తెలిపారు. సమాచారాన్ని అందించేందుకు అయ్యే ఖర్చు ఎంత అనేది ప్రజా సమాచార అధికారులు ముందుగానే దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. చట్టం ప్రకారం 30 రోజుల్లోపు సమాచారం ఇవ్వాలని, గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 30 రోజుల్లో సమాచారం అందకపోతే సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్-2లో నిర్వచనాలు, సెక్షన్-3లో సమాచార హక్కు, సెక్షన్-4లో స్వచ్ఛంద సమాచార ప్రకటన, సెక్షన్-5లో పీఐఓల నియామకం, సెక్షన్-6లో దరఖాస్తు విధానం, సెక్షన్-7లో సమాచారాన్ని అందించే విధానం, సెక్షన్-8లో మినహాయింపు సమాచారం, సెక్షన్-9లో కాపీరైట్ పరిరక్షణ, సెక్షన్-10లో సమాచార విభజన, సెక్షన్-11లో మూడో పక్ష సమాచారం, సెక్షన్-18లో ఫిర్యాదుల విచారణ, సెక్షన్-19లో అప్పీలు, సెక్షన్-20లో జరిమానాలు, సెక్షన్-22లో చట్టానికి ప్రాధాన్యం, సెక్షన్-24లో మినహాయింపు పొందిన సంస్థలు, సెక్షన్-25లో వార్షిక నివేదిక, సెక్షన్-26లో అవగాహన కార్యక్రమాలు, సెక్షన్-27, 28లలో నియమాల రూపకల్పన వంటి అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సూచించిన మార్గదర్శకాలను జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ఆర్టీఐ చట్టం అమలులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన 570 మందికి పైగా ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు చట్టంపై మరింత అవగాహన పెంపొందించుకుని, దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు గంగయ్య, సురేష్ జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో అక్రమ చేపల చెరువుల కూల్చివేత

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,జూన్ 16(జనంసాక్షి) :** జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ చేపల చెరువులను అధికారులు కూల్చివేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కూల్చివేతల ద్వారా జిల్లావ్యాప్తంగా మొత్తం 22 అక్రమ చేపల చెరువులను తొలగించడం జరిగింది. ఇందులో ముర్మూర్ గ్రామంలో 17, సోమన్‌పల్లి గ్రామంలో 2, పొట్యాల గ్రామంలో 2, ఎల్లంపల్లి గ్రామంలో 1 చొప్పున అక్రమ చెరువులను గుర్తించి తొలగించామని,ఈ చర్య ద్వారా గత 6 సంవత్సరాలుగా ఆక్రమణకు గురైన సుమారు 80 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కూల్చివేత ప్రక్రియలో నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మత్స్య శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూములను అనుమతి లేకుండా ఆక్రమిస్తే, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.



## ఓదెల మల్లన్న ఆలయానికి మాస్టర్ ప్లాన్

- ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 15 కోట్లు
- ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**ఓదెల,జూన్ 16(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రసిద్ధ ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ పునరుద్ధరణ కోసం రూ. 10 కోట్ల నిధులు కేటాయించడంతో పాటు ఆలయ ప్రత్యేక నిధుల నుండి 5 కోట్ల రూపాయలు మొత్తం 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. మంగళ వారం, ఓదెల మల్లికార్జున స్వామి వారి దేవాలయం యొక్క మాస్టర్ ప్లాన్ ను హైదరాబాద్ బొగ్గులకుంటలోని ధార్మిక భవన్ అయిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారులు,స్థపతి వల్లినయాగన్ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కు,వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తన నియోజకవర్గం అయిన పెద్ద పల్లి లో ఉన్నటువంటి అత్యంత ప్రతిష్ఠాత్మక మైన ఓదెల మల్లన్న దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు.

మిగతా 2లో

## చట్టబద్ధమైన మార్గం ద్వారానే వివాదాల పరిష్కారం

- లోక్ అదాలత్‌లో సామరస్యపూర్వకంగా సమస్యలకు ముగింపు..
- 20న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి..
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.



లోపలి పేజీలో

## యూరియా కోసం చెప్పులతో క్యూ



జనం సాక్షి జూన్ 16 గాంధారి గాంధారి మండలంలోని నేరల్ తండాలో సొసైటీ వద్ద యూరియా బస్తాలు కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. అయితే రైతులు నిలబడి నిలబడి ఓపిక నశించి చివరికి చెప్పులను పెట్టి తమ యొక్క స్థానాన్ని కాపాడుకునేందుకు లైన్లో పెట్టి ఈ విధంగా లైన్ ను ఏర్పాటు చేశారు. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి రాజలింగంను వివరణ కోరగా ఎక్కడ కూడా మండల కేంద్రంలో యూరియా కొరత లేదని కేవలం యాప్ ద్వారా కొనుగోలు చేయడంతో ఈ సమస్య ఏర్పడింది అని అన్నారు. యాప్ ద్వారా కూడా రైతులకు కలిగే ఇబ్బందులను ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని అన్నారు. రైతులు ఇలా చెప్పుల క్యూ లైన్ గతంలో ఎప్పుడో చూసామని ఇప్పుడు మళ్ళీ చూడాల్సిన పరిస్థితి నెలకొందని పాత రోజులు రైతన్నలు నెమరు వేసుకుంటున్నారు.

## ఓదెల మల్లన్న ఆలయానికి మాస్టర్ ప్లాన్

- ఓదెల మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 15 కోట్లు
- ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించుటకు మాస్టర్ ప్లాన్ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం అధ్యక్షులు చీకట్ల మొండయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయానికి నిధులు కేటాయించడం హర్ష నీయమని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావుకు చీకట్ల మొండయ్య పాలకవర్గం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల ఆలయ దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత ప్రేమ్ సాగర్ రెడ్డి తో పాటు, డైరెక్టర్లు ఆలయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షున్ని పరామర్శించిన నేతలు



**సుల్తానాబాద్,జూన్ 16(జనంసాక్షి) :** ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేసుకున్న బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ని మంగళవారం బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట, మండల ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండే శంకరయ్య,యువ మోర్చా నాయకులు రాజేందర్ రెడ్డి,ఎరవెల్లి అనిల్ రావు, ఎర్రం సంతోష్ రెడ్డి,కారెంగుల నవీన్,తదితరులు ఉన్నారు.

## ఐతరాజ్ పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అక్షరాభ్యాసం

సుల్తానాబాద్,జూన్ 16(జనంసాక్షి) :

మండలం లోని, ఐతరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక రామాలయం లో మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహించారు. అక్షరాభ్యాస క్రతువులను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యే వికాసానికి పునాదన్నారు. ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ,ఆత్మ విశ్వాసం తో ఉన్నప్పుడు ఆ లక్ష్య సాధన కష్టతరమైనది కాదు అని , తన శక్తిని వినియోగించుకున్నట్లైతే సాధ్యం కానిది ఏమి లేదని , పాఠశాల ప్రారంభం లో ఉపాధ్యాయులు అక్షరాభ్యాస కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ కార్యక్రమ స్ఫూర్తి విద్యార్థి దశ అంతా కొనసాగించాలని కోరారు. ఐతరాజ్ పల్లి పాఠశాల లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులతో పాటు తానూ కృషి చేస్తానని ,ఆటలపోటీల్లో రాణించే విద్యార్థులకు తాను సర్పంచ్ గా ఉన్నంత కాలం ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రోత్సాహక బహుమతులను అందజేస్తానన్నారు. అంతకుముందు ఉపాధ్యాయులు ,విద్యార్థుల తో కలసి దేవాలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకున్న అనంతరం విద్యార్థులకు నోటుబుక్కులు అందజేసి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమం లో గర్రెపల్లి కాంప్లెక్స్ హెచ్ ఎం వి కవిత, ఎ ఎ పి సి చైర్పర్సన్ డి స్వప్న ,ఐతరాజ్ పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రజని, ఉపాధ్యాయులు డి రవీందర్ ,వి తిరుపతి రెడ్డి ,ఎన్ శ్రీలత ,ఎం వెంకటస్వామి ,టి తిరుపతి రావు,అంగన్ వాడి ఉపాధ్యాయులు డి శ్రీలత,ఎ మాధవి, ప్రి ప్రయిమరి పాఠశాల ఉపాధ్యాయురాలు కె అనూష,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షునిగా పెంట రాజేష్ ఎన్నిక - కోకన్వీనర్ గా దొడ్ల దేవేందర్





**సుల్తానాబాద్, జూన్ 16 (జనంసాక్షి) :** తెలంగాణ మున్నూరు కాపు సంఘం పెద్దపెల్లి జిల్లా కన్వీనర్ గా పెంట రాజేష్ ఎన్నిక కాగా, జిల్లా కో కన్వీనర్ గా దొడ్ల దేవేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పెంట రాజేష్, దొడ్ల దేవేందర్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## నారాయణపూర్ 9వ వార్డు మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- 158 మందికి వైద్య సేవలు.. బీపీ, షుగర్, గుండె పరీక్షలు**

**- అవసరమైన వారికి ఉచిత మందుల పంపిణీ**

**సుల్తానాబాద్,జూన్ 16(జనంసాక్షి) :**

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్న ఏకైక లక్ష్యంతో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామం అంబేద్కర్ కాలనీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 9వ వార్డు సభ్యుడు కల్లెపెల్లి దేవేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి కాలనీ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో సుమారు 158 మందికి పైగా ప్రజలకు వైద్య సేవలు అందించారు. రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), గుండె సంబంధిత వ్యాధులతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. వైద్య నిపుణులు ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరీక్షించి వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక సూచనలు అందించడంతో పాటు అవసరమైన చికిత్సా విధానాలపై అవగాహన కల్పించారు. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన రోగులను పరీక్షించిన వైద్యులు వారి ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా తగిన వైద్య సలహాలు అందించారు. మందులు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరానికి హాజరైన వృద్ధులు, మహిళలు, యువకులు ఈ సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్ వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీటిని మరిగించి ఉపయోగించడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడడం, వ్యక్తిగత పరిశు భ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. అలాగే రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స అందించడంతో పాటు ఆరోగ్య సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ఏడాదికి కనీసం ఒకసారి పూర్తి స్థాయి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మెడికవర్ హాస్పిటల్ తరచూ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శివకుమార్, సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మేనేజర్ కోట కరుణాకర్, మార్కెటింగ్ ప్రతినిధులు శ్రీకాంత్, సంజీవ్, ఆస్పత్రి సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. శిబిరం విజయవంతానికి సహకరించిన మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి కాలనీ ప్రజలు, 9వ వార్డు సభ్యుడు కల్లెపెల్లి దేవేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## పెద్దపల్లిలో విజయవంతంగా నికాన్ ఫోటోగ్రఫీ వర్క్‌షాప్

**పెద్దపల్లి,జూన్ 16(జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నికాన్ కంపెనీ సహకారంతో ఫోటోగ్రాఫర్ల కోసం ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నికాన్ ఫ్యాకల్టీ శరవణ కుమార్ ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు,సాంకేతిక అభివృద్ధి, నూతన కెమెరాల వినియోగం,ఫోటోగ్రఫీలో నాణ్యత పెంపు వంటి అంశాలపై పాల్గొన్న ఫోటోగ్రాఫర్లకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రస్తుత మార్కెట్ అవసరా లకు అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాల్సిన అవసరాన్ని వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ఫోటోగ్రాఫర్లకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో ఢ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఇర్ఫాన్,జిల్లా కోశాధికారి అల్లం సతీష్, నికాన్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ సభ్యురాలు శైలజ కు సన్మానం



**సుల్తానాబాద్,జూన్ 16(జనంసాక్షి) :**

తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యురాలు,గోదావరిఖని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు,సీనియర్ న్యాయవాది సిహెచ్. శైలజను సోమవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఏకైక న్యాయవాదిగా సిహెచ్. శైలజ గెలుపొందడం పట్ల బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి శైలజ కృషి చేయాలని అమెను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు దివాకర్ రావు,శ్రీనివాసరావు, శ్రీరాములు,తిరుపతి రెడ్డి,భూమయ్య,రమేష్,అజయ్,శ్యామ్ సుందర్, వెంకటేష్, పృథ్వీ,స్నేహ,రామకృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అంబేద్కర్ సంఘం యూత్

**సుల్తానాబాద్,జూన్ 16(జనంసాక్షి) :** మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన జంగం శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కుటుంబానికి నారాయణపూర్ గ్రామ అంబేద్కర్ యూత్ అండగా నిలిచి, 7200ల రూపాయల ఆర్థిక సహాయం కల్లేపల్లి దేవేందర్ ఆధ్వర్యంలో అందజేశారు.



## భిక్కనూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**నేరాల నియంత్రణకు గస్తీ మరింత పెంచాలి**

**ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి**

**సిబ్బందికి దిశానిర్దేశం చేసిన ఎస్పీ యం.రాజేష్ చంద్ర**



భిక్కనూరు జూన్ 16 (జనం సాక్షి): భిక్కనూరు మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ ను కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టేషన్ పరిసరాలు,పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బంది తో సమావేశమై విధి నిర్వహణపై పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో నమోదైన ఆర్థిక నేరాలు, దొంగతనాలు,ఇతర కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రత్యేక ప్రణాళికతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.నేరాల నియంత్రణలో భాగంగా పగలు,రాత్రి గస్తీని మరింత బలోపేతం చేయాలని,తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ అనుమానిత వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతర్జాల మోసాలు,రహదారి భద్రత అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, గ్రామాలు, కాలనీల్లో ప్రజలతో మమేకమవుతూ పోలీసులపై విశ్వాసం పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన ఎస్పీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ,నిబద్ధత,వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను ఓపికగా విని, సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



తురకల మద్దికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో

## సీసీ కెమెరాలు అమర్చడం శుభదాయకం

**- డిసిపి భూక్యరామిరెడ్డి**

**- సీసీ కెమెరాల ద్వారా నేరాలు నియంత్రించుట సులభం**

**పెద్దపల్లి,జూన్ 16(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం తురుకల మద్దికుంట గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిఘ నేత్రాలను స్థానిక సర్పంచ్ తో కలిసి ప్రారంభించిన డిసిపి రామ్ రెడ్డి, ఏసిపి జి కృష్ణ, సిఐ కే ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ శ్వేత. సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ గ్రామంలో నేరాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించడానికి, ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు, సులభంగా గుర్తించవచ్చని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది అన్నారు. అలాగే ప్రతి గ్రామంలో ఆయా పాలకవర్గాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్టు, వాహన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ , ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, యువత డ్రగ్స్,, గంజాయి, మాదక ద్రవ్యాలు, యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని దానివలన యువత భవిష్యత్తు చెడిపోతుందని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజయ్య, ఉప సర్పంచ్ ముత్యాల తిరుపతి, యువ నాయకులు ముత్యాల నరేష్,దాడి స్వామిమాజీ సర్పంచ్ ఈదునూరు వెంకటి,వార్డు సభ్యులు కొండ సరిత -రమేష్, వేల్పుల శ్రీనివాస్,ముత్యాల అశోక్, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.





**2024 -25 మరియు 2025-2026 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారికి మూడు నెలలు శిక్షణ ఉచిత సౌకర్యం - డి కల్పన (డి ఐ ఓ)**

**పెద్దపల్లి,జూన్ 16(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా లోని 2024-25మరియు 2025-26విద్య సంవత్సరం లో ఎంపిసి, బై పిసి లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు గ్రాన్యుల ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ వారు నిర్వహించే 3 నెలల శిక్షణ కు ఎంపిక అయిన వారికి నెలకు 15 వేలు స్టైపండ్ చెల్లిస్తారనీ శిక్షణ కాలంలో వసతి కల్పిస్తారు. తరువాత టాటా ఇన్స్టిట్యూట్ వారి సంస్థలో ఫార్మసీ గ్రాడ్యుయేషన్ డిగ్రీ లో ప్రవేశం ఇచ్చి సెమిస్టర్ లో నెలకు 30 వేలు ఫీజు కూడా వారే చెల్లించి , హాస్టల్ వసతి కల్పిస్తారు. కోర్స్ పూర్తి అయిన వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. ఆసక్తి గల విద్యార్థులు దీనికి సంబంధించిన వివరాలకు ఈ నెల 20 వ తేదీ లోపు పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కల్పన ను కలెక్టరేట్ కార్యాలయంలోని ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరు.

### ఒగ్గు డోలు. ప్రదర్శనకు

**- రాఘవపూర్ కళాకారులకు ఆహ్వానం**

**పెద్దపల్లి,జూన్ 16(జనంసాక్షి) :** ఒడిశా రాష్ట్రంలోని చంబల్ పూర్ లో జరిగే శీతల్ షష్టి మహోత్సవాలు జరుగనుండగా పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ కుంట రాజ్ కుమార్ ఒగ్గు డోలు బృందాన్ని ఆహ్వానించారు. పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన కుంట రాజ్ కుమార్ ఒగ్గు డోలు కళాకారుల బృందం ఈ నెల 18 నుండి 20 వరకు నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని పలు రంగాలకు చెందిన 45 టీం లు వేరువేరు గా ప్రదర్శన ఇవ్వనున్నట్లు రాజ్ కుమార్ తెలిపారు. ఒగ్గు డోలు ప్రదర్శన రాఘవపూర్ గ్రామానికి దక్కిందని,ఈ కార్యక్రమంలో అత్యంత వైభవంగా ప్రదర్శిస్తామని హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పెద్దపల్లి నుండి ఒడిశా రాష్ట్రానికి రైలు సహాయంతో బయలు దేరారు. ఈ బృందం లో ఒగ్గు డోలు కళాకారులు కుంట సదాయ్య, చిమ్మల్ల అశోక్ ,కుంట లింగమూర్తి, ఈరు రమేష్,జంగిలి దిలీప్,జంగిలి రాజు,పెద్ది వెంకటేష్ ఉన్నారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ తహసిల్దార్ గణపతి రెడ్డి మృతి

**మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య...**



**చిగురుమామిడి జూన్ 16(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ తహసిల్దార్ దేవసాని గణపతి రెడ్డి(80) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మృతుడి కుమారులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవసాని శ్రీనివాస్ రెడ్డి,ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ దేవసాని కిరణ్ కుమార్ రెడ్డిలను పరామర్శించి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఓదార్చారు.తహసిల్దార్ గా ప్రజలకు మంచి సేవలు అందించి మంచి పేరు సంపాదించుకున్న గణపతి రెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి వేణు,బీసీ సెల్ మండల అధ్యక్షులు హనుమాన్ల సత్యనారాయణ,మాజీమండ అధ్యక్షులు శరభద్దన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ మెంబర్ పొతరవేణి ఆగయ్య,దోనపాటి కృష్ణారెడ్డి,దామ శ్రీనివాస్,కొక్కిస రవీందర్ గౌడ్,పిల్లి శ్రీకాంత్, పోతరవేని రాజయ్యలు పాల్గొన్నారు.

## స్వతంత్ర మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాల భర్తీకి ఈ నెల 19న జాబ్ మేళా

**- జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్**



**పెద్దపల్లి,జూన్ 16(జనంసాక్షి) :** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు స్వతంత్రం మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 19 శుక్రవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్వతంత్ర మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో మొత్తం 40 ఫీల్డ్ ఆఫీసర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణతతో బైకు, డ్రైవింగ్ లైసెన్స్ గల అభ్యర్థులు అర్హులని, వయస్సు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలని అన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.14 వేల నుండి రూ.15 వేల వరకు వేతనం, 6 వేల వరకు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు, ఎంపికైన అభ్యర్థులు సుల్తానాబాద్ చెన్నూరు మంథని జగిత్యాల మెట్పల్లి నిర్మల్ భూపాల్ పల్లి లక్ష్మీపేట ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు జూన్ 19న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ బయోడేటా/రెజ్యూమే, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్ తీసుకొని రూమ్ నెంబర్ 233, మొదటి అంతస్తు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం పెద్దపల్లిలో హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అందరి సహకారంతో కొనసాగుతున్న సమ్మె

**యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి**



**పెద్దపల్లి,జూన్ 16 (జనంసాక్షి) :** అందరి సహకారంతో మార్బుల్, టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ చేపట్టిన బంద్ విజయవంతంగా కొనసాగుతోందని యూనియన్ అధ్యక్షులు కల్కేపల్లి రవి తెలిపారు.మంగళవారం యూనియాన్ కార్యాలయంలో నాయకులతో కలిసి మాట్లాడుతూ ఈనెల 10న ప్రారంభమై 20 వరకు కొనసాగనున్న బంద్‌ను ప్రశాంతంగా నిర్వహిస్తున్నామన్నారు. బంద్ కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంద్ కు సహకరిస్తున్న మేస్త్రీలు, ఇంటి యజమానులు,బిల్డర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే మరో 4 రోజుల పాటు అందరూ సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్ళేపల్లి మోహన్,తిరుమల్,గడ్డం మధు,రవీందర్ రావు,పప్పు,రాజేష్,లోకేష్, రమేష్,శ్రీనివాస్,సదయ్య,రవీందర్, శ్రీశైలం,మనీష్,సురేష్,సతీష్,తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్

**బోధన్, జూన్ 16 ( జనంసాక్షి ) :**
నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఏరాజ్‌పల్లి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచ్ దేవిదాస్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి వార్డు, ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రజినీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ పవన్ రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రామిక వర్గపక్షపాతి శ్రీశ్రీ కి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నివాళులు



బోధన్, జూన్ 16 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణంలోని తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవన్ లో శ్రామిక వర్గపక్షపాతి శ్రీ శ్రీ చిత్రపటానికి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. గంగాధర్ మాట్లాడుతూ, శ్రీ శ్రీ నాడు సమాజంలోని వాస్తవాలకు అక్షరము రూపం ఇచ్చాడని అన్నాడు. తను పదునైన పదాలతో లోతైన భావాలతో స్వార్థపరులు,లంచగొండులు సాటి మనిషి శ్రమను దోచుకునే దుర్మార్గులు, సమ సమాజాన్ని ఒప్పుకొని నీచులకు సింహ స్వప్నం అయ్యాడని,..... పీడితులు తాడితులు అణగారిన వర్గాలకు మాత్రము అప్తుడయ్యాడని దోపిడీలు దౌర్జన్యాలు ఇకపై చెల్లవని సవాల్ విసిరాడని గుప్పెడు అక్షరాలతో అనంతమైన భావాలు ఆయన రచనల్లో నాట్యమాడుతాయని ఆయన సాహిత్యానికి కన్నీటిని ఉప్పెనగ మార్చే శక్తి, శక్తి హీనులను పోరాటయోధులుగా మార్చే స్ఫూర్తి ఉన్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి. శంకర్, బి. సాయిలు, దేవయ్య, రమేష్, లాలయ్య, గంగాధర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

**సదాశివనగర్ జూన్ 16 (జనంసాక్షి)**



సదాశివనగర్ మండల (టిఆర్ఎస్) తెలంగాణ రాష్ట్ర సేనపార్టీ అధ్యక్షుడు సాయాగౌడ్ ఆధ్వర్యంలో యువకులు పార్టీలోకి భారీగా చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ జిల్లా అధ్యక్షులు ఎదురుగట్ల సంపత్ గౌడ్ యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంపత్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా కవితమ్మ స్థాపించిన (ఖీూ) వైపు యువత పెద్ద ఎత్తున ఆకర్షితమవుతోందన్నారు.అడ్లూరు ఎల్లారెడ్డి చెందిన యువ నాయకులు, శివకుమార్, ప్రవీణ్, చందు, రాజ్, వరుణ్, గణేష్, దీపక్, రామ్ చరణ్, రోహిత్, విగ్నేష్, మరియు అమర్ల బండ గ్రామ యువ నాయకులు గుండెల్లి సాయికుమార్, రావణ్ , దినేష్, సతీష్, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**ఎడపల్లి, జూన్ 16 ( జనంసాక్షి ) :**


2026-27 విద్యా సంవత్సరంలో భాగంగా మంగళవారం తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోల రాధ, వార్డు మెంబర్ బర్దిపూర్ విఠల్, పూర్వ విద్యార్థి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేములపల్లి రవికుమార్ ల చేతుల మీదుగా ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

## మండల పంచాయతీ అధికారులతో సమావేశం

### పలు అంశాలపై దిశ నిర్దేశం చేసిన డిఎల్పిఓ

**ఆర్మూర్,జూన్ 16(జనంసాక్షి):**


ఆర్మూర్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల పంచాయతీ అధికారులతో డివిజన్ పంచాయతీ అధికారి శివకృష్ణ మంగళవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యంగా సీజనల్ వ్యాధుల నివారణ,పారిశుద్ధ్యం,పన్నుల వసూలు, గ్రామ పంచాయతీల్లో రికార్డుల పారదర్శక నిర్వహణ వంటి కీలక అంశాలపై ఎంపీఓ లకు దిశా నిర్దేశం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయడం,దోమల నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరుగా ఉండే ఇంటి పన్నులు,ఇతర బకాయిలను వంద శాతం వసూలు చేసేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.గ్రామాల్లో మౌలిక వసతులు,పరిశుద్ధతకు పెద్దపీట వేయాలని, మండల పంచాయతీ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



అక్రమ పట్టాపాసు పుస్తకాలను సృష్టించిన వారిపై

## చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు బీజేపీ నాయకుల వినతి

**ఎడపల్లి, జూన్ 16 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి గ్రామ శివారులోని సర్వే నంబరు 597,598,599 లో గల సుమారు 17 ఎకరాల పై చిలుకు భూమిని అక్రమంగా రెవెన్యూ అధికారుల సహాయంతో పట్టా పాసు పుస్తకాలను సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆ పట్టా పుస్తకాలను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు అధికారులు, నాయకులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెపుల శ్రీనివాస్, బర్దీపూర్ విఠల్, దేరడి నగేష్, నాయిని లక్ష్మణ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీయుసీఐ ఆధ్వర్యంలో వినతి




**ఎడపల్లి, జూన్ 16 ( జనంసాక్షి ) :**
గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల పెంపుదల మరియు కార్మికుల ఇతర సమస్యలపై ఎడపల్లి మండలం. జాన్కంపేట్ గ్రామ పంచాయితీ కార్మికులు .గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ నీలం కృష్ణ, పంచాయతీ కార్యదర్శిలకు మంగళవారం టీయుఐసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం నరేందర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. కార్మికులకు జీతాలు పెరగాల్సిన అవసరం వివరించారు .అలాగే ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## జీవన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన గ్రామస్తులు

**ఆర్మూర్,జూన్ 16 (జనంసాక్షి):**
నందిపేట్ మండలంలోని ఆంధ్ర నగర్ గ్రామంలో చెట్ల నరికివేత పై గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వ్యాఖ్యలను మంగళవారం ఖండించారు.ఆంధ్ర నగర్ గ్రామస్తులకు రాజకీయాలతో అనవసరమని చెప్పుకొచ్చారు.విషపూరిత మొక్కలతో క్యాన్సర్ వస్తుందని డివైడర్ మధ్యలో ఉన్న చెట్లను, వైకుంఠధామంలో ఉన్న చెట్లను తొలగించాలని గ్రామస్తులుగా మహిళా సర్పంచ్ కు, పాలకవర్గానికి వినతి పత్రాన్ని అందించి గోడును చెప్పుకున్నామన్నారు.వైకుంఠధామంలో శవయాత్రకు వెళ్తే వృక్షాలుగా మారిన విషపూరిత చెట్లు ఉండి పందులు,కుక్కలు దాడి చేసిన సందర్భాలు ఉన్నందున తొలగించారన్నారు.ఆంధ్ర నగర్ సమస్యలను పరిష్కరించేందుకే ఒక మహిళను సర్పంచ్ గా ఎన్నుకున్నామని చెప్పారు. రాజకీయాలతో తమకు పనిలేదని,గ్రామాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్లాలని సర్పంచును, పాలకవర్గానికి వైకుంఠధామంలో పండ్ల మొక్కలను పెంచాలని కోరుతున్నారు.



## గ్రామగ్రామాన హిందువులంతా ఏకం కావాలి

### రాజమల్లు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎంపీ అరవింద్

**ఆర్మూర్,జూన్ 16(జనంసాక్షి):**
గ్రామాలలోని హిందువులంతా ఏకం కాకపోతే పిప్రి గ్రామం తరహాలో మరో బెంగాల్ అవుతుందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో 10 రోజుల క్రితం అప్పు ఇచ్చి తిరిగి అడిగినందుకు రాజమల్లు ఇల్లుని నిప్పు పెట్టి దగ్ధం చేసిన సంఘటనతో ఇంటికి వెళ్లి రాజమల్లు కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. అనంతరం కుటుంబానికి తనవంతుగా రూ.1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.పదివేల హిందువు కుటుంబాలు ఉన్న గ్రామంలో పది కుటుంబాల ఉన్న ఓ వర్గం వారు అరాచకానికి దిగితే హిందువులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.ఓ వర్గానికి చెందిన వ్యక్తి కుటుంబమంతా ఇంట్లో ఉండగా నిప్పు పెట్టడాన్ని పూర్తిగా ఖండించారు.



నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు 25 లక్షల నష్టం జరిగితే 13 లక్షలు ఎలా ఇప్పిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పరామర్శలో ఆయన వెంట పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్,బిజెపి నాయకులు,కౌన్సిలర్లు, కార్యకర్తలు ఉన్నారు.

# మొక్కజొన్న నానో యురియా వాడకం పై అవగాహన కార్యక్రమం

**కథలాపూర్ జూన్ 16( జనం సాక్షి )**
ప్రధానంగా ఆకులపై పిచికారి ద్వారా నత్రజని సరఫరాను మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు.సిపారసు చేసిన మోతాదు ఒక లీటర్ నీటికి 5 ఎంఎల్ నాన యూరియా స్ప్రే చేయాలి. ×మొక్కజొన్న లో పీచుకారి దశలు×
ఒక్క మొక్క జొన్నలో సాధారణంగా రెండు స్ప్రే చేయడం మంచిది మొదటిది మోకాలు ఎత్తు దశ మొక్క 30 నుండి 45 రోజుల వయసులో రెండవది పూత కంకి రాకముందు ఈ రెండు దశాలలో స్ప్రే చేయడం ద్వారా మంచి ఫలితాలు వచ్చినట్లు పళ్ళు పరిశోధనలు గుర్తించడం జరిగింది.

**ఎరువుల నిర్వహణ**
బేసిల్ దోసుగా డిఏపి అండ్ ఎన్ పి కే మరియు సిపారసు చేసిన ఎరువులు తప్పనిసరిగా వేయాలి అయినా తెలిపిన రెండు దశలలో నానో యూనియన్ వాడాలి ఇలా చేయడం వల్ల దిగుబడి తగ్గలేదని గుర్తించారు.

**జాగ్రత్తలు**
నాన్న ఏరియా ఉదయం లేదా సాయంత్రం బీచికారి చేయాలి వర్షం వచ్చే అవకాశం ఉన్నప్పుడు స్ప్రే చేయవద్దు స్ప్రే చేసిన ఆరు నుండి ఎనిమిది గంటల లో వర్షం పడకూడదు పడితే మందు ప్రభావం ఉండదు మరల స్ప్రే చేయాల్సి వస్తుంది.

**గమనిక**
నానో జూరియా పూర్తిగా సాధారణ యూరకై ప్రత్యామ్నాయం కాదు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి యోగిత



మేడమ్,ఏఈఓ లు సిరికొండ నుండి సంధ్య, తక్కలపెల్లి నుండి మౌనిక, రాజారాం తాండ భూషణ్ రావుపేట నుండి హరీష్, అంబరిపేట్ నుండి, తండ్రిఅల్ నుండి సుష్మ శ్రీ, రాఘవేంద్ర అలాగే సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రైతులు పాల్గొన్నారు.



## పూర్ణాహుతితో ముగిసిన శ్రీకృష్ణ యజుర్వేద క్రమ పారాయణ..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 16 (జనంసాక్షి) :**
లోకకళ్యాణార్థం వేములవాడలో నిర్వహించిన శ్రీకృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యజుర్వేద హవనం మంగళవారం పూర్ణాహుతితో ముగిసింది. శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం, శ్రీ అభినవ విద్యా తీర్థ సదనంలో ఈ నెల 10 న ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం వారం రోజులపాటు కొనసాగింది. వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీకృష్ణ యజుర్వేద పారాయణం, హోమ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. చివరి రోజు పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారం రోజులపాటు నిర్వహించిన శ్రీకృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యజుర్వేద హవనం పూర్ణాహుతితో ముగియడం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. లోకక్షేమం,శాంతి, సుభిక్షం కోసం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.
అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వేద పండితులను నిర్వాహకులు సన్మానించారు. యజ్ఞ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులు, దాతలు, సేవకులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సబ్ స్టేషన్‌లో లైన్మెన్‌కు విద్యుదాఘాతం

### తీవ్రంగా గాయలు..



**ముత్తారం జూన్ 16(జనంసాక్షి)**
విధి నిర్వహణలో ఉన్న లైన్మెన్‌కు విద్యుదాఘాతం తగిలి తీవ్రంగా గాయపడిన ఘటన ముత్తారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో సోమవారం మధ్యాహ్నం జరిగింది.వివరాల్లోకి వెళితే... సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఫీడర్ సంబందించిన మరమ్మతులు చేసేందుకు లైన్మెన్ గొడసేల రాజేశం పని చేస్తున్నారు. ఈ క్రమంలో అనుకోకుండా విద్యుత్ రావడంతో ఆయనకు బలమైన షాక్ తగిలింది.తీవ్ర గాయాలతో స్పృహ తప్పిన కిందపడిపోయిన లైన్మెన్‌ను వెంటనే అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సబ్ స్టేషన్ నిర్వాహకులు తెలిపారు.ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారని,పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించి మెరుగెర చికిత్స అందిస్తున్నారని సమాచారం.సబ్ స్టేషన్‌లో భద్రతా నిబంధనలు తీసుకోవాలని బాధ్యత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## పాత పద్దతిలోనే యూరియా సరఫరా చేయాలి

**కథలాపూర్, జూన్ 16(జనంసాక్షి )**
ప్రభుత్వం గత ఎసంగి సీజన్ లోనే రైతుల పట్ల ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం,చిన్న చూపు కారణంగా, రైతుబందు ఇవ్వక,యూరియా సరఫరా సక్రమంగా లేక,పండించిన పంటను సక్రమంగా కొనక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు, మళ్ళీ ఇప్పుడు అదే సమస్య, ఈ ప్రభుత్వానికి ముందు చూపు అనేది లేక రైతులను ఇబ్బందులకు గురించేస్తున్నారు, ఇప్పటికైనా స్పందించి ముందు చూపుతో అలోచించి రైతు బంధు ఇచ్చి, నాణ్యమైన కరెంట్ సరఫరా చేస్తూ, యూరియా ఆప్ ఎత్తివేయాలి ఎందుకంటే ఒకయింట్లో నలుగురి పేరు మీద భూమి ఉంటే ఒక్కరి కే స్మార్ట్ ఫోన్ ఉంటది మిగతా ముగ్గురు ఎలా తీసుకోవాలి యూరియా, ఇప్పుడు 15రోజుల్లో మొక్కజొన్న కు యూరియా అవసరం ఉంటది కనుక రైతులు రోడ్లు ఎక్కకముందు ప్రభుత్వం స్పందించి ఆప్ ఎత్తివేయాలి అని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. జగిత్యాల జిల్లా రైతు ఉద్యమ నాయకులు భూషణ్ రావుపేట సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, కొత్త పెల్లి శ్రీనివాస్, జావిడి ప్రిన్స్, ముస్కు కృష్ణ ఇతర రైతులు,నాయకులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీకి కార్యదర్శిని నియమించాలి

### గ్రామ ఉపసర్పంచ్ దొంతుల రాకేష్




**ముత్తారం జూన్ 16(జనంసాక్షి)**
ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి పంచాయతీ కార్యదర్శిని నియమించాలని ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ కోరారు.జూన్ 6న తెలంగాణ రాష్ట్ర మంతట నిర్వహించిన గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి హాజరు కావడం కాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.పంచాయతీ కార్యదర్శి కార్యాలయంలో విధులు నిర్వహించ వలసిన కార్యదర్శి ఎంపీడీవో కార్యాల యానికి హాజరవుతూ గ్రామ పంచా యతీ లో విధులు నిర్వహించడం లేదని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి లేక ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే స్పందించి మచ్చుపేట గ్రామానికి శాశ్వత పంచాయతీ కార్యదర్శిని నియమించాలని ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ మంగళవారం కోరారు.

# ప్రధానమంత్రి వికసిత్ భారత్ 12 సంవత్సరాల

## సూపరిపాలనలో భాగంగా మేధావుల సదస్సు

**కోరుట్ల, జూన్ 16(జనం సాక్షి)**
జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై అనూప్ రావు రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే మేధావుల సదస్సు కార్యక్రమన్ని విజవంతం చెయ్యాలని బీజేపీ కుటుంబ సభ్యులనీదరూ హాజరై కార్యక్రమన్ని విజయవంతం చేయాలనీ కోరడం జరిగింది.తేదీ. 18-06-2026 రోజున సాయంత్రం 6 గంటలకు కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో జరుగు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్×మరియు సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు హాజరవుతున్నారు ఇట్టి కార్యక్రమనికి వైద్యులు, న్యాయవాదులు, ఇంజనిర్స్, సామాజిక సేవకులు వివిధ కుల సంఘాల నాయకులు అన్ని ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యం మరియు రిటైర్డ్ గౌర్నమెంట్ ఎంప్లేయిస్ ఆర్టీసీ కార్మికులు మరియు కోరుట్ల పట్టణ ప్రజలు మరియు ప్రింట్ ఌ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిదులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయలని మరియు



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ ,మాజీ కౌన్సిలర్ , పట్టణ కమిటీ సభ్యులు, అన్ని మోర్చాల నాయకులు కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు,అందరు హాజరై ఇట్టి సభను విజయవంతం చేయగలరాని కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మి నారాయణ పత్రిక సమావేశం లో విజ్ఞప్తి చేయడం జరిగింది ఇట్టి పత్రిక సమావేశంలో మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఇందూరి తిరుమల వాసు, జగిత్యాల జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గిన్నెల శ్రీకాంత్ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గందే నవీన్, కలాల సాయి చందు, తులసి కృష్ణ ,బెక్కం అశోక్ , తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ , మైదం సత్యనారాయణ, రాధారపు సత్యనారాయణ , ఉప్పులూరి రాఘవులు ,బీజేవైఎం నాయకులు ధమ్మా సంతోష్ బాల్కు ప్రేమ్ సాగర్ మరియు బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం విద్యార్థలకి విద్యరంభ ధ్రువీకరణ పత్రం అందజేత

**కథలాపూర్, జూన్ 16(జనం సాక్షి )**
కథలాపూర్ మండలంలోని తక్కళ్లపెల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం నుండి ఐదు సంవత్సరాల పిల్లల్ని ఎంపీపీ ఎస్ స్కూల్ కి పంపించడానికి విద్యారంగం సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమేది బేగం అంగన్వాడి టీచర్ రజిత ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయులు మహేష్, జయలక్ష్మి, ప్రసన్న, దీప్తి, పాల్గొని సర్పంచ్ భూపెల్లి రాజు గంగారం ఉపసర్పంచ్ కసిడి గంగాధర్ సమక్షంలో పాల్గొని విద్యార్థులను పై చదువులకు పంపించడం జరిగింది. సర్పంచ్ రాజ గంగారం మాట్లాడుతూ తక్కలపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యా చాలా బాగుంది. ఉపాధ్యాయులు మంచి నైపుణ్యంతో కూడిన విద్య అందించడం జరుగుతుంది ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని సర్పంచి రాజగంగారాం గ్రామ విద్యార్థుల తల్లీ తండ్రులకు తెలియజేశారు.



# టీజీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

కరీంనగర్ టౌన్ జూన్ 16, ( జనం సాక్షి)

టీజీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల పలు పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ జోన్ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కరీంనగర్ ద్వారా వినతిపత్రం సమర్పించింది.వినతిపత్రంలో 2013 పీఆర్సీ ఏరియర్లపై చెల్లించాల్సిన పీఎఫ్ కాంట్రిబ్యూషన్‌ను వెంటనే పీఎఫ్ కమిషనర్ కార్యాలయానికి పంపించాలని, తద్వారా విశ్రాంత ఉద్యోగుల పీఎఫ్ పెన్షన్ పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే 2017 సీఆర్సీ బకాయిలు తొమ్మిదేళ్లుగా చెల్లించకపోవడంతో వాటిని వెంటనే విడుదల చేయాలని, 2021 పీఆర్సీ అమలు చేసి 2017, 2021 పీఆర్సీ ఏరియర్లను చెల్లించాలని కోరారు.సూపర్ లగ్జరీ సర్వీసుల్లో విశ్రాంత ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వికాసం వైద్య పథకం కింద తార్నాక ఆసుపత్రిలో గతంలో మాదిరిగా రెండు నెలలకు సరిపడా మందులు ఒకేసారి అందించాలని, జిల్లా ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇప్పటివరకు సభ్యత్వం పొందలేకపోయిన విశ్రాంత ఉద్యోగులకు మరోసారి మెంబర్‌షిప్ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.వీఆర్ఎస్ తీసుకున్న ఉద్యోగులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు రూ.30 వేల దహన సంస్కార సహాయం వర్తింపజేయాలని, అనారోగ్య కారణాల వల్ల మూడు సంవత్సరాలుగా ఎస్ఆర్‌బీఎస్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించలేకపోయిన రిటైర్డ్ ఉద్యోగులకు ఈ నెల నుంచి అవకాశం కల్పించాలని




కోరారు.అదేవిధంగా, చికిత్స కోసం ఇతర జిల్లాల నుంచి తార్నాక ఆసుపత్రికి వచ్చే విశ్రాంత ఉద్యోగులకు హైదరాబాద్‌లోని సీబీఎస్ లేదా జేబీఎస్ విశ్రాంతి గదుల్లో నాలుగు పడకలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను యాజమాన్యం అత్యవసరంగా పరిష్కరించాలని కరీంనగర్ జోన్ అధ్యక్షుడు టి.గంగాధర్, కార్యదర్శి రత్నం తమ వినతిపత్రంలో కోరారు.



## కలకత్తాలో గాంధారి క్రీడాకారిని ప్రతిభ..

జనంసాక్షి జూన్ 16 గాంధారి

కలకత్తాలో జరిగిన అండర్ 14 వెయిట్ లిఫ్టింగ్ కేటగిరిలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన గాంధారి మండలం గుర్జాల గ్రామానికి చెందిన సాటిక ప్రసన్న లక్ష్మి నీ షాలుతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తూర్పు రాజులు మాట్లాడుతూ ప్రసన్న కామారెడ్డి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గంగారాం. ఎం సి వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్. సర్పంచుల ఫోరం అధ్యక్షుడు. బి గణేష్. మోహన్ నాయక్. సయ్యద్ అహ్మద్. మహిళా నాయకురాలు వసుంధర దేవి. బొమ్మను బాలు. నీల రవి. సంగం బాబా. జువ్వాడి సంతోష్ జువ్వాడి భూమేష్. వినయ్ గుర్జాల గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## గన్నేరువరం తాసిల్దార్ కనకయ్య బదిలీ..

### నూతన తాసిల్దార్ గా ఇప్ప నరేందర్

గన్నేరువరం, జూన్ 16 (జనంసాక్షి):

గన్నేరువరం మండల తాసిల్దార్ కనకయ్య, కలెక్టరేట్ ఏవో ఇప్ప నరేందర్ లను బదిలీ చేస్తూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్ ఏవో ఇప్ప నరేందర్ ను గన్నేరువరం తాసిల్దార్ గా, గన్నేరువరంలో పనిచేస్తున్న కనకయ్యను చిగురుమామిడి మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### పెండింగ్ కేసులు పరిష్కరించుకోండి

#### ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్

ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండల ప్రజలు ఈ నెల 20న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ పిలుపునిచ్చారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయం, ఖర్చు ఆదా చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారానికి సంబంధిత పక్షాలు సహకరించాలని కోరారు.రాజీ పడ దగిన కేసులకు ఇరువర్గాల పరస్పర అంగీకారంతో క్రిమినల్ కంపోండబుల్ కేసులు,సివిల్ వివాదాలు,ఆస్తి విభజన కేసులు,కుటుంబ, నిర్వహణ కేసులు,వైవాహిక వివాదాలు,బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం కేసులు,చెక్ బౌన్స్ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,చిన్నచిన్న పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ దగిన కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.




## కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అరికట్టాలి

### జనసేన పార్టీ నేతల వినతి

కరీంనగర్ టౌన్, జూన్ 16 ( జనం సాక్షి)



జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపిస్తూ జిల్లా విద్యాశాఖాధికారికి జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు.తెలంగాణ ఫీ రెగ్యులేషన్ కమిటీ మార్గదర్శకాలు, జీఓ ఎంఎస్ నెం.91 నిబంధనలను పక్కనబెట్టి కొన్ని పాఠశాలలు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నాయని పేర్కొన్నారు. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫండ్, డెవలప్‌మెంట్ ఫండ్, ల్యాబ్ ఫీజు, డిజిటల్ క్లాస్‌రూమ్ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు, యాక్టివిటీ ఫీజు పేర్లతో అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా యూనిఫాంలు, పుస్తకాలను తప్పనిసరిగా పాఠశాల యాజమాన్యం సూచించిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ వేల నుంచి లక్ష రూపాయల వరకు అదనపు భారం మోపుతున్నారని తెలిపారు. విద్యాశాఖ పర్యవేక్షణ లోపం కారణంగా కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అధిక ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న మరియు అనుమతులు లేని పాఠశాలలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డీఈఓను కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పార్లమెంటరీ కో–ఆర్డినేటర్ కాస రాజు పటేల్, వీర్ల శ్రీనివాస్ రావు, కందుల రాజిరెడ్డి, మహాదేవ్ రాజ్ కుమార్, అర్జున్, పొన్నాల తిరుపతి, బొజ్జ నాగం, జంగ మహేష్, పుల్లెల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చెస్ పోటీలకు ఎంపికైన వర్షితకు హరీష్ రావు ఘన సత్కారం

కరీంనగర్ టౌన్, జూన్ 16 (జనంసాక్షి)



కరీంనగర్‌కు చెందిన ప్రతిభావంతమైన యువ చదరంగ క్రీడాకారిణి గొడ్డటి వర్షిత జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపిక కావడంతో ఆమెకు మాజీ మంత్రి టి.హరీష్ రావు ఘన సత్కారం నిర్వహించారు.కరీంనగర్ విశ్వనాథ్ చెస్ అకాడమీకి చెందిన వర్షిత ఇటీవల అండర్–12 రాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా హరీష్ రావు ఆమెను ప్రత్యేకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.వర్షిత సాధించిన ఈ విజయానికి అకాడమీ కోచ్‌లు విశ్వనాథ్ ప్రసాద్, కొప్పర్తి శివయ్య అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం ప్రధాన కారణమని హరీష్ రావు ప్రశంసించారు. అలాగే క్రీడాకారుల విజయాల్లో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ వర్షిత తండ్రి గొడ్డటి శ్రీనివాస్‌ను కూడా అభినందించారు.జాతీయ స్థాయిలో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించనున్న వర్షిత మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆమెకు ఆశీస్సులు అందించారు. వర్షిత రాబోయే జాతీయ పోటీల్లోనూ రాణించి రాష్ట్రానికి మరింత కీర్తి తీసుకురావాలని అకాడమీ ప్రతినిధులు, క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతుల చూపు.. ఆకాశం వైపు

## వర్షాలు లేక అయోమయంలో అన్నదాత

సదాశివనగర్ జూన్ 16 (జనంసాక్షి)

సదాశివనగర్ మండలంలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ఆశించిన మేర వర్షపాతం నమోదు కాకపోవడంతో పొలాల పనులు ముందుకు సాగడం లేదు. కొందరు రైతులు విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్నప్పటికీ వర్షాభావం కారణంగా విత్తనాలు వేయాలా.. వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారు.ముఖ్యంగా పత్తి, సోయాబీన్, మొక్కజొన్న సాగు చేసే రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాలు మరింత ఆలస్యమైతే సాగు విస్తీర్ణం తగ్గడంతో పాటు దిగుబడులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతులకు సకాలంలో వర్షాలు కురిసి ఖరీఫ్ సీజన్ సాఫీగా సాగాలని అన్నదాతలు కోరుతున్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి పరిశీలించిన ప్రత్యేక అధికారి రామానుజ చార్య

గన్నేరువరం, జూన్ 16 (జనంసాక్షి):

గన్నేరువరం మండలంలోని గన్నేరువరం,జంగపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రత్యేక అధికారి రామానుజ చార్య, ఎంపిడీవో శ్రీనివాస్ రెడ్డి తోకలిసి మంగళవారం తనిఖీ నిర్వహించారు. 2026-27 అకడమిక్ ఇయర్ పాఠశాలలు పునః ప్రారంభం కానున్న కారణంగా పాఠశాలలోని తరగతి గదులు, కిచెన్ షెడ్లు, వాష్రూమ్స్, త్రాగునీటి సరఫరా, శానిటేషన్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్, ఎంఈఓ రామయ్య, పంచాయతీ కార్యదర్శులు వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## భవాని శంకరాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం

### నూతన అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోల నాయకులు

కరీంనగర్ అర్బన్, జూన్ 16 **(జనంసాక్షి):**

టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో మంగళవారం పలు మర్యాదపూర్వక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ భగత్‌నగర్‌లోని టీఎన్జీవోల కాలనీలో నిర్మితమైన శ్రీభవాని శంకరాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆలయ విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ కి అందజేసి, కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ ఆర్డీవో షర్మిలని ఆర్డీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. నూతనంగా జిల్లా రెవెన్యూ అధికారిగా (డీఆర్ఓ) బాధ్యతలు చేపట్టిన కె. స్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, జిల్లాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, గంగారపు రమేష్ గౌడ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కొమ్మర శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకులు శారద, సునీత, శైలజ, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది

### స్కూళ్ళను మూసివేస్తే ఊరుకునేది లేదు
### బి,ఆర్, ఎస్వీ, రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

**సిరిసిల్ల టౌన్ జూన్ 16 (జనంసాక్షి)**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని జిల్లా ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే ఎలాంటి నిర్ణయాన్నైనా విద్యార్థి సమాజం సహించబోదని హెచ్చరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె,సి,ఆర్ హయాంలో ప్రభుత్వ విద్యకు అత్యంత ప్రాధాన్యత లభించిందని, పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల మూసివేతలు, విలీనాల పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు.ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, పాఠశాలల మూసివేతల ద్వారా పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలను మూసివేస్తే వేలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు."స్కూళ్లను మూసివేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు .ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి" అని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీ,ఆర్,ఎస్వీ నాయకులు మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, సదుల శేఖర్, బల్యాల ప్రవీణ్, ఎండి అజ్జు, శశి తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ చిగురు నరేష్

ముస్తాబాద్ జూన్ 16 (జనం సాక్షి)

ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపీపీ ఎస్ బంధనకల్‌లో పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం.నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బంధనకల్ ఎంపీపీ ఎస్ బంధనకల్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ చిగురు నరేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యలో ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాలలో అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా సదుపాయాలను వినియోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీమతి సద్ది మంజుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎంపీపీ ఎస్ బంధనకల్ పాఠశాల ఉపాధ్యాయురాలు పవనశ్రీ , విద్యార్థులు . తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల . ఎంపీపీ ఎస్ బంధనకల్ పాఠశాల విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరానికి అవసరమైన పాఠ్య పుస్తకాలను అందజేసి వారి విద్యాభ్యాసానికి శుభారంభం కల్పించారు.



## మహా ధర్నాలో మెరిసిన చిన్న వాల్గోట్ యువ నాయకులు

**సిరికొండ, జూన్ 16 (జనం సాక్షి):**

సిరికొండ మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ చౌరస్తా మహా ధర్నా కార్యక్రమంలో చిన్న వాల్గోట్ గ్రామానికి చెందిన యువ నాయకులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ రెడ్డి నాయకత్వంలో పెద్ద సంఖ్యలో యువకులు ధర్నాకు తరలివచ్చి రైతు సమస్యలపై తమ గళాన్ని బలంగా వినిపించారు.

ధర్నా వేదిక వద్ద యువ నాయకులు "రైతు వ్యతిరేక విధానాలు రద్దు చేయాలి", "రైతుకు న్యాయం చేయాలి", "యూరియా కొరతను వెంటనే నివారించాలి", "రైతే దేశానికి వెన్నెముక" అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. యువత ఐక్యతతో పాల్గొనడం అక్కడి నాయకులను, కార్యకర్తలను ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మైలారం గంగారెడ్డి, మాజీ సర్పంచ్ బొబ్బిలి రాజు, ప్రశాంత్ రెడ్డి, సాగర్ రెడ్డి, అరవింద్, సాధనంద్, గంగభాపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి ఉద్యమంలో ముందుండి పోరాడుతామని, రైతుల సమస్యల పరిష్కారం వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.చిన్న వాల్గోట్ గ్రామ యువకుల భారీ పాల్గొనడం మహా ధర్నాకు మరింత బలం చేకూర్చిందని పలువురు నాయకులు అభినందించారు. రైతుల పక్షాన యువత నిలబడటం సమాజానికి మంచి సంకేతమని పేర్కొన్నారు.



### మూతపడిన వెంకట్రావుపేట ప్రభుత్వ

## పాఠశాలకు పునర్జీవం

### - 22 మంది విద్యార్థులతో ఘనంగా పునఃప్రారంభం

**మల్లాపూర్, జూన్16 (జనంసాక్షి)**





గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల నమోదు లేక మూతపడిన ఎంపీపీఎస్ వెంకట్రావుపేట పాఠశాల మంగళవారం మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి ఘనంగా పునఃప్రారంచారు. అలాగే గ్రామ సర్పంచ్ కానుముల వెంకటేష్ చొరవ, గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల తిరిగి విద్యా సేవలను ప్రారంభమైనవి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన జరుగుతోందని,అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందిస్తున్నారాని అన్నారు. పాఠశాలలో 22 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. అలాగే పాఠశాల కు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలిగా వి. జ్ఞానేశ్వరి నియమించారు. నేటి నుండి ఎంపీపీఎస్ వెంకట్రావుపేట పాఠశాల అధికారికంగా విద్యా కార్యక్రమాలను కొనసాగుతాయని తెలిపారుఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సిరికొండ మండలంలోని పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ

### కొండూరు లో పాఠ్య పుస్తకాల పంపిణి లో పాల్గొన్న సర్పంచ్..

సిరికొండ, జూన్ 16 (జనం సాక్షి):

కొత్త విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని సిరికొండ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అందజేస్తున్న పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందించారు.కొండూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ లత భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే ముషీర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపసర్పంచ్ ధోని మోహన్ చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పాఠ్యపుస్తకాలే పునాది అని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేది తరగతి గదులేనని, విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.పాఠశాల ప్రారంభమైన తొలి రోజుల్లోనే పాఠ్యపుస్తకాలు అందడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. పుస్తకాలు సకాలంలో అందడంతో చదువులో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యా బోధన కొనసాగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

# నాంపల్లి గుట్టపై ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 16 (జనంసాక్షి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత ఆలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు.ఆలయ ఈవో ఆదేశాల మేరకు సానిటేషన్ సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.ఆలయ ప్రాంగణం,ప్రధాన రహదారులు,భక్తులు ఎక్కువగా సంచరించే ప్రాంతాలు, మెట్లు,పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు.ఆలయానికి వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం తొలగించడం, పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరచడం వంటి చర్యలు చేపట్టారు. సానిటేషన్ సిబ్బందికి అధికారులు పలు సూచనలు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. భక్తులకు స్వచ్ఛమైన, ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.పారిశుధ్య కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు, సిబ్బంది, సానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.



# మూడవ డిస్కంను రద్దు చేయాలి..

## కార్మిక సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి: ఎస్వీ రమ

**కరీంనగర్ టౌన్, జూన్ 16 ( జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సమస్యలు, విద్యుత్ రంగంలో జరుగుతున్న మార్పులు, కనీస వేతనాల అమలు తదితర అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రమ డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయం ముకుందలాల్ మిశ్రా భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యు. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి, ఉపాధ్యక్షురాలు ఎం. శ్రీలత, సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, పున్నం రవి, జి. రాజేశం తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కనీస వేతనాలను సవరిస్తూ మే 30, 2026న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.6ను వెంటనే అమలు చేయాలని ఎస్వీ రమ కోరారు. కొత్త జీవో ప్రకారం రాష్ట్రాన్ని మూడు జోన్లుగా, కార్మికులను నాలుగు కేటగిరీలుగా విభజించారని, కరీంనగర్ జిల్లాలోని పాల డైరీలు, సా మిల్లులు, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్, పెట్రోల్ బంకులు, ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లలో ఈ నూతన వేతనాలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు.విద్యుత్ రంగంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన “రైతు డిస్కం”పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఆమె, ఇది రైతులు, సామాన్యులు, మధ్యతరగతి వినియోగదారులపై అదనపు భారం మోపే ప్రమాదం ఉందన్నారు.

ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయిన డిస్కంలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.45,398 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా సీఐటీయూ, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి గ్రామీణ స్థాయి వరకు ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై స్పందిస్తూ, గత ఆర్టీసీ సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలతో ఈడీ కమిటీ చర్చలు నిర్వహించాలని, విద్యుత్ బస్సులను ఆర్టీసీ ద్వారానే నడిపేలా విధానపరమైన మార్పులు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సూచించారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల సమస్యలను ప్రస్తావిస్తూ, వారి కనీస వేతనాన్ని రూ.18 వేలుగా నిర్ణయించాలని, రూ.50 లక్షల బీమా సౌకర్యం, మరణానంతర ఖర్చుల కోసం రూ.50 వేల సహాయం, రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.1,500 అదనపు పారితోషికాన్ని కూడా వెంటనే చెల్లించాలని అన్నారు.అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలని, ఉచిత ప్రాథమిక విద్య, పీఎం శ్రీ విద్యా కార్యక్రమాలను అంగన్‌వాడీల ద్వారానే అమలు చేయాలని, అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనం రూ.18 వేలుగా నిర్ణయించాలని, చట్టబద్ధమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సిబ్బందిపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని, వేధింపులు ఆపాలని కోరారు.

104 సేవల్లో పనిచేస్తున్న సిబ్బందికి 14 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పేషంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ తదితర కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల ప్రస్తుత విధానాన్ని రద్దు చేసి, ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. రెండో పీఆర్సీ ప్రకారం కనీస వేతనాలు నిర్ణయించి, గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించే విధానం అమలు చేయాలని అన్నారు.

మున్సిపల్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని, ఉద్యోగంలో ఉన్న సమయంలో మరణించిన, అనారోగ్యానికి గురైన లేదా పదవీ విరమణ చేసిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను కూడా ప్రస్తావించిన ఎస్వీ రమ, సెస్ ఆధారిత హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేస్తున్న కొన్ని పథకాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హమాలీల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించిన ఎస్వీ రమ, హక్కుల సాధన కోసం కార్మికులు మరింత ఐక్యంగా, పోరాటస్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్మిక, ఉద్యోగ, కాంట్రాక్టు వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## కూతురు ని ప్రభుత్వ పాఠశాలలో

# చేర్పించిన లింగంపేట సర్పంచ్..

**ఉమ్మడి మేడిపల్లి,జూన్ 16 (జనంసాక్షి):** భీమరం మండలం ఈదుల లింగంపేట గ్రామ సర్పంచ్ ఒక్క అడుగు ముందుకేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని ఉద్దేశంతో గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామంలోని చదువుకునే పిల్లల్లో ప్రైవేట్ స్కూలుకు పంపవద్దని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.గ్రామాల్లోని చదువుకునే పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించాలని అనుకున్నది ఆలస్యమే లేకుండా పాఠశాలలు తెరుచుకోగానే వెంటనే తన కూతురుని తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవడం జరిగింది.సర్పంచ్ సుప్రియ మాట్లాడుతూ గ్రామస్తులందరూ తమ యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని అన్నారు ఇలాగే అందరు కూడా ఆలోచించి సర్పంచ్లు మాజీ ఎంపిటీసీలు ,వార్డు సభ్యులు గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే బాగుంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే సర్పంచ్ సుప్రియను పలువురు రాజకీయ నాయకులు గ్రామస్తులు అభినందించారు.

## గునుకుల కొండాపూర్ లో పిచ్చికుక్కల స్వైర్య విహారం

**బాధితులకు గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ పరామర్శ..**



**గన్నేరువరం, జూన్ 16 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో సోమవారం రోజున గ్రామానికి చెందిన గుండా పర్శరాములు, ఊట్ల పోచవ్వ, బచ్చుంటి శ్రీను లపై పిచ్చికుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే సర్పంచి సొల్లు అజయ్ వర్మ గాయపడ్డ వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. కుక్కల దాడిలో గాయపడి తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పార్శారం గౌడ్ నుమంగళవారం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ,ఉప సర్పంచ్ న్యాలపట్ల రమేష్, పాలకవర్గ సిబ్బందితో పరామర్శించారు. సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ మాట్లాడుతూ.. కుక్కల బెడద తీవ్రస్థాయిలో ఉన్నందున వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని, వృద్ధులు చిన్న పిల్లలు బయట తిరిగే పరిస్థితి లేదని, రోడ్లపై నడవాలంటేనే భయంగా ఉందని ఆయన ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు.ఎంపీడీఓ స్పందిస్తూ నివారణ చర్యలు చేపట్టుటకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని తెలిపారు. ఎంపీడీఓ వెంట ఎంపీవో సురేందర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ అనుమండ్ల యాదగిరి, కారోబార్ ముల్కల అంజయ్య, వార్డు సభ్యులు చొక్కాల్లా లక్ష్మయ్య, గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఇల్లంతకుంట పోలీస్ స్టేషను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

ఇల్లంతకుంట జూన్ 16(జనంసాక్షి )

ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే(ఐపిఎస్) ఆకస్మీకంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులను, నేర చరిత్ర కలిగిన వారి వివరాలను తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి మత్తుకు యువత బానిసకావద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తు పట్టుబడితే చర్యలు తప్పవన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని, ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట సిరిసిల్ల రూరల్ సిఐ నాగేశ్వర్ రావు, ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ , సిబ్బంది ఉన్నారు.



# చట్టబద్ధమైన మార్గం ద్వారానే వివాదాల పరిష్కారం..

**- లోక్ అదాలత్‌లో సామరస్యపూర్వకంగా సమస్యలకు ముగింపు..**

**- 20న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి..**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**



గోదావరిఖని, జనంసాక్షి:
ఈ నెల 20వ తేదీన (శనివారం) నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా, రాజీ మార్గంలో పరిష్కారమవుతాయని తెలిపారు. రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన, కుటుంబ, వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూళ్లు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు వంటి అంశాల్లో ఇరుపక్షాలు పరస్పరం చర్చించుకొని లోక్ అదాలత్ ద్వారా రాజీకి రావచ్చని పేర్కొన్నారు. చిన్నచిన్న వివాదాల కారణంగా కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోకుండా, న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని శాంతియుత పరిష్కారం పొందాలని సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళు ,ఇతర పోలీసు సిబ్బందికి తగిన మార్గదర్శకాలు అందించి, రాజీకి అనువైన కేసులను గుర్తించాలని కమిషనర్ ఆదేశించారు. ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి, రాజీ కుదిరేలా కృషి చేయాలని సూచించారు. తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం అందుతుందని పేర్కొన్నారు.

**లోక్ అదాలత్‌పై ప్రజలకు సూచనలు:**
ఇరుపక్షాల సమ్మతితోనే రాజీ సాధ్యమవుతుంది. లోక్ అదాలత్‌లో కుదిరిన రాజీ చట్టపరంగా తుది తీర్పుగా పరిగణించబడుతుంది. ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల సమన్వయంతో పరిష్కార ప్రక్రియ కొనసాగుతుంది. ప్రజలు, పోలీసు శాఖ, న్యాయస్థానాలు సమన్వయంతో పనిచేస్తే చిన్న వివాదాలు పెద్ద సమస్యలుగా మారకముందే పరిష్కరించవచ్చని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.

# మాదిగ యువతను చైతన్యం చేయాలి

**- 'గోటు విలేజ్ - మాదిగ పల్లెలకు తరలండి' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 40 రోజుల కార్యచరణను విజయవంతం చేయండి**



రామడుగు(జనంసాక్షి):
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 40 రోజుల కార్యచరణను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల ఇన్చార్జి తడగొండ శంకర్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంద రాజు మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విద్యా , సంస్థగత నిర్మాణం , జెండా ఆవిష్కరణల కోసం మాదిగ పల్లెల్లోకి ప్రతి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు వెళ్లి మాదిగ యువతను చైతన్యం చేసే విధంగా ముందుకు సాగాలని అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళు పోరాటం చేసి వర్గీకరణ సాధించుకున్నామని ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన జాతి బిడ్డలు అందిపుచ్చుకునేలా వారిని చైతన్యం చేయడంలో భాగంగా గో టు విలేజ్ మాదిగ పల్లెలకు తరలండి కార్యక్రమం ఈనెల 25 నుంచి జూలై 05 వరకు జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అన్ని మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు నూతన కమిటీల నిర్మాణం జరగాలని, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 తోని 32వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు జరిపించి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం పదో తరగతిలో అత్యధిక మార్కులతో రాణించిన విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిలుముల రాజన్న మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు గంగాధర ఇంచార్జి కల్వల మల్లన్న, ఎంఎంఎస్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ దండు వరలక్ష్మి, ఎంఎస్పీ రామడుగు మండల అధ్యక్షులు గజ్జల స్వామి, ఎంఆర్పీఎస్ గంగాధర మండల అధ్యక్షులు మాదిగ గంగాధర రవి మాదిగ, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు లంక నర్సింగ్, ఎంఆర్పీఎస్ వెదిర గ్రామశాఖ అధ్యక్షులు గుడిసె విజయ్, చిప్పకుర్తి గ్రామశాఖ అధ్యక్షులు జుట్టు శంకర్, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు .

# పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా మొక్కలు నాటాలి..

**బీజేపీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సంధ్యారాణి..**



గోదావరిఖని, జనంసాక్షి:
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరకొండ అపర్ణ నేతృత్వంలో బూత్ అధ్యక్షుడు సిలారపు కళ్యాణ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటారు. ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి హాజరయ్యారు. మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రామగుండం కార్పొరేషన్ కన్వీనర్ కోడూరు రమేష్, ప్రధాన కార్యదర్శి జక్కన బాలు, పాకాల నరసింహారెడ్డి, జక్కుల పద్మ, ఎల్తుర్తి సరిత–రాజయ్య, గంగరాజు, బూడిద హర్ష, తిరుపతి, ఈశ్వరి, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, సుస్మితా, సుప్రియ, రాజేశ్వరి, మోహన్‌గుప్తా, రావడి సాయి, కార్తీక్, అరవింద్, రాజకుమార్, గగన, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆశయ్యను సన్మానించిన కళాకారులు..



గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి ఆర్‌జీ–2 ఏరియా జీడికే ఓసీపీ–3లో ఈపీ సీనియర్ మెకానిక్‌గా పనిచేసి గత నెల ఉద్యోగ విరమణ పొందిన సీనియర్ కళాకారులు, గిటారిస్టు, కీబోర్డు ప్లేయర్ సింగారపు ఆశయ్య దంపతులను యైటింక్లయిన్‌లోని సీఈఆర్ క్లబ్‌లో ఆర్‌జీ–2 కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా పూలమాలలు శాలువాతో సన్మానించి..సన్మాన పత్రంతో ఆత్మీయంగా సన్మానించారు. సింగారపు ఆశయ్య సింగరేణిలో ఉత్తమ కళాకారునిగా సింగరేణి–డే జయంతి వేడుకలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రక్షణ నాటికలు, తదితర ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. సింగరేణిలో 38 సంవత్సరాలు ఫిట్టర్‌గా సుదీర్ఘ సేవలు అందించారు. ఆశయ్య కళాకారులందరితో ఎంతో ప్రేమతో అభిమానంతో మెదిలేవారని, కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందజేసేవారని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే కానీ కళకు కాదని వారు అభిప్రాయపడినారు. సింగరేణి ఉద్యోగ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బోయిని రాజారాం, ప్రధాన కార్యదర్శి బుంభక్ రాకేష్, సహాయ కార్యదర్శి కోల కృష్ణ, కోశాధికారి గీస రామారావు, సలహాదారులు సయ్యద్ హమీద్, కార్యవర్గ సభ్యులు నీలం రవి, ప్రేమ్‌కుమార్, ప్రమోద్, కసల్, మాజీ ఉద్యోగి రాజ్‌మహమ్మద్, సిఈఆర్ క్లబ్ బాయ్ రాజు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**- 18న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా..**

**- తెలంగాణ ఉద్యమకారుల వేదిక వైస్ చైర్మన్ శంకర్‌గౌడ్..**




గోదావరిఖని, జనంసాక్షి:
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వేలాది మంది ఉద్యమకారులు రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేశారని, అయితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా వారికి తగిన గుర్తింపు, సంక్షేమం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాధన కోసం దాదాపు 14 సంవత్సరాల పాటు విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు, యువత, అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఏకమై పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఆరోగ్య భద్రత, బీమా సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలు తదితర సంక్షేమ పథకాలు కల్పిస్తామని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాయని, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేయకూడదని కోరారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం కమిటీలు ఏర్పాటు చేసి కాలయాపన చేయకుండా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారిని గుర్తించేందుకు పత్రికా కటింగ్స్, ఫోటోలు, వంటావార్పు, మిలియన్ మార్చ్, సాగరహారం వంటి ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆధారాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 18వ తేదీన తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రామగుండం ప్రాంతానికి చెందిన ఉద్యమ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సబ్బండ వర్గాల ప్రజలు విశేషంగా పాల్గొన్నారని గుర్తుచేశారు. ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు, హామీల అమలే తమ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుల వేదిక నాయకులు నూతి తిరుపతి, పిల్లి రమేష్, కళావతి, శాంతలక్ష్మి, పర్స స్వాతి, చిలుక శంకర్, ఒల్లా రాజేష్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.